# K.T.S.GOVERNMENT DEGREE COLLEGE

Rayadurg,Anantapur District,Andhra Pradesh-515865

Accredated by NAAC with B+ Grade

Affliiated to Sri Krishna Devaraya University

Estd.in 1981

https://www.gdcrayadurg.ac.in

Mail:jkc.gdcrayadurg@gmail.com



RAYADURG'S

# K.T.S.CHRONICLE

Shramayeva jayate

Principal's Foreword

One more month Passed in K.T.S.GDC, Rayadurg Journey, in this month of DECEMBER, K.T.S. Govt. Degree. College has involved in various activities like NSS&NCC ,World AIDS Day ,Computer Literacy etc ........


EDITORIAL BOARD

| | |
|---|---|
| Sri.R.Raghurama Murthy | : Principal, KTSgdc rayadurg |
| Sri.Srinivasulu | : Vice Principal, KTS gdc rayadurg |
| Smt.H.Fareesa Firdose | : IQAC KTS .GDC, Rayadurg |
| Sri.Dr.A.Sunil Kanna | : Lecturer in English KTS gdc rayadurg |
| Sri.D.Narayana | : **Lecturer in** Telugu KTS gdcrayadurg |
| Sri . A.Raghu | **: Lecturer in Rural Development KTS .GDC, Rayadurg.** |


CONTENTS


1. NREGA DAY COMPETITIONS
2. NREGA DAY CELEBRATIONS
3. SWACCHA ANDHRA
4. NCC Volunteers at Service
5. SWARNA ANDHRA AND SWACHA ANDHRA
6. COMPETITIONS FOR INTERNATIONAL MOTHER TONGUE DAY
7. INTERNATIONAL MOTHER TONGUE DAY






## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథక దినోత్సవం..

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

స్థానిక కేటీఎస్ డిగ్రీ కళాశాలలో కళాశాల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రఘురామమూర్తి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంని ప్రారంభించి 20సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రసంగిస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అనేది గ్రామీణ అభివృద్ధికి నక్షత్రం వంటిదన్నారు. ఈ పథకంలో చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకొని గ్రామీణ రైతులకు వ్యవసాయానికి ఈ పథకాన్ని అనుసంధానం చేస్తే ఈ పథకం నూరు శాతం సఫలీకృతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ప్రశ్నావళి, చర్చ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీటిలో గెలుపొందిన విజేతలకి కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.శ్రీనివాసులు, అధ్యాపకులు డా.లక్ష్మీనారాయణ, జి.బాబు, ఫరీషా ఫిర్దోస్, బాలనర్సింహులు, రఘు, గోవర్ధన్, వినోద్ మల్లికార్జున, లీలావతి, నాగమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ కోదండరాములు, దొడ్డ నాగప్ప, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రధానం చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం



## NREGS program conducted by Dept. Of RD

Department of Rural Development has orgnized National Rural Guarantee Employment Day in the college and conducted various literary activities in view of the celebrations. Principal Dr R Raghurama Murthy distributed prizes to all the winners and emphasized the linkage of the programme with agriculture.

# NREGS – Various Competions  conducted by Dept. Of RD














**Swachha Andra program: NSS Units have organised the Clean and green programme in the college in which three units volunteers have partiicpatedd and removed garbage in the campus**

# Swachha Andra program on 1-02-2025










**Swachha Andra program: NSS Units have organised the Clean and green programme in the college in which three units volunteers have partiicpatedd and removed garbage in the campus**

**The NSS volunteers and NCC cadets were**
**Maintained Que line at the famous Viprakallu Narasimshmaswamy Rathotsvam.**







**NCC Volunteers were deployed by the college for the smooth functioning of local festival celebrations in Rayadurg.**

# Swarna Andhra – Swachha Andhra program conducted by NSS &NCC









**Swachha Andra program: NSS Units have organised the Clean and green programme in the college in which three units volunteers have partiicpatedd and removed garbage in the campus**













**Competitions conducted on the occasion of international mother language day by Dept of Telugu.**

**International mother language day conducted by Dept of Telugu on 21-02-2025**












**The Dept of Telugu has celebrated International Mother Tongue Day in the college. The Principal and other faculty gave speeches in Telugu and urged not to neglect mother tongue. Later the prizes were distributed to all the winners who secured positions in the competitions**

# ఘనంగా మాతృభాష దినోత్సవం

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్**

పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు, హిందీ శాఖల ఆధ్వర్యం లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ డి.జయరామిరెడ్డి మాట్లాడుతూ మాతృభాష వ్యక్తి వికాసం, జాతి పురోభివృద్ధికి సంకేతంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మాతృభాషను గౌరవించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేషయ్య తెలుగు భాష గొప్పతనాన్ని వివరించి, కవితలు, పద్యాలు చెప్పారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎంటి జ్యోత్స్న మాట్లాడుతూ జాతి, సంస్కృతి, సంప్రదాయాలకు భాష చిహ్నమన్నారు. హిందీ శాఖ అధ్యాపకులు షౌకత్‌అలీ మాతృభాష ఆవశ్యకత, ప్రయోజనాలను వివరించారు. తెలుగు అధ్యాపకులు గోపి మాట్లాడుతూ పరభాష ద్వారా నేర్పే విద్య సోపానాలు లేని సౌధం వంటిదని ప్రాథమిక విద్యాభ్యాసం అంతా మాతృభాషలో కొనసాగితే విద్యార్థిలో సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కవిత, డాక్టర్ శశికిరణ్, డాక్టర్ రవిశంకర్, సుధాకర్, జయమ్మ, రామాంజనమ్మ, ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు

**రాయదుర్గం రూరల్ :** పట్టణంలోని కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. రఘురామ్మూర్తి మాట్లాడుతూ మాతృభాష ఆ జాతి ఉనికి, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతుందనారు. భావవ్యక్తీ కరణకు మాతృభాష ఉపయోగపడి నట్లుగా పరభాష ఉపయోగ పడదన్నారు. అనంతరం కవితలు, సామెతలు, జానపద గేయాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు లక్ష్మీనారాయణ, నారాయణ, మల్లికార్జున, కోదండరాములు, సునిల్‌కన్నా, దేవదాస్, పాలరాజ్, బాబు, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ నాగప్ప, ఉమర్‌షరీఫ్, రఘు పాల్గొన్నారు.

# కేటీఎస్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం..



బహుమతులు ప్రధానం చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రఘురామమూర్తి ప్రసంగిస్తూ, ఒక జాతి మాతృభాష ఆ జాతి ఉనికిని సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడుతుంది. భావ వ్యక్తీకరణకు మాతృభాష ఉపయోగపడినట్లుగా పరభాష ఉపయోగపడ దన్న సత్యాన్నిగ్రహించి మాతృభాషను ప్రేమించాలని, మాతృభాష నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల భాషా అధ్యాపకులు మాతృభాష పై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ తమ మాతృభాష బెంగాలీని కాపాడుకోవడానికి, అధికారిక భాషగా సాధించుకోవడానికి తూర్పు పాకిస్థాన్ ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రజలు చేసిన ప్రాణత్యాగాన్ని స్ఫూర్తిగా తసుకోవాలని, ఐక్యరాజ్య సమితి సంస్థ యునిస్కో దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మాతృభాషల వైవిద్యాన్ని పరిరక్షించడానికి 1999 ఫిబ్రవరి 1 అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కవితలు, సామెతలు, జానపద గేయాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమానాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసుల, తెలుగు అధ్యాపకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, డి.నారాయణ,ఆంగ్ల అధ్యాపకులు సునీల్ కన్నా, దేవదాస్, పాలరాజ్, బాబు, ఎన్ఎస్ఎస్ పిఓ దొడ్డ నాగప్ప, ఉమర్ షరీఫ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

**Glimpse of press coverage the news of celebrations**